# విషమపరీక్ష

పంచాగ్నుల వీరరాఘవయ్య గారు

శ్యామల చక్కనిచుక్క. విశాలనేత్రములు, సువర్ణముంబోలు మేనిచాయ, కుదురైన ఆకారము, నల్లని కురులు గలిగి దర్శనమాత్రముచే చూపరుల నేత్రసాఫల్య మొనరించు సహజసౌందర్యవతి. పైన నవయౌవన. కంఠమాధుర్యము, వచనసౌశీల్యము, శాంతస్వభావము నామెయందమునకు తోడై మరింత వన్నె దెచ్చుచుండెను. అట్టి సద్గుణరాశిపై సర్వస్వాతంత్ర్యముల కధికారియైన ప్రియభర్త మధుసూదనుని జూచి యెవ్వ రానందింపరు? కాని ఆధునిక ప్రజాసామాన్యమున కానందమునకుమారు అసూయయే మెండు.

ఏది యెట్లున్నను భార్యాభర్త లిరువుర హృదయములు పేమబంధముచే బంధింపబడెను. నూతనదంపతు లగుటచే సౌఖ్యమంత మెరుగకుండెను. మధుసూదనుఁడు విద్యావంతుఁడు; గుణవంతుఁడుకూడను. ధనలోపము గూడ లేమి నుద్యోగకాంక్ష యాతని నంతగా బాధించలేదు. అధికారుల నాశ్రయించి వారి గృహద్వారముల గావలి కాయవలసినంత దుస్థితి కాతఁడు పాల్పడలేదు. దుష్టసహవాసము వీడి, దుర్వృత్తులచెంతఁ బోక, సాంసారికపక్ష మవలంబించి కొంత గౌరవముతో కాపుర మొనర్చుచు తండ్రి లేనిలోప మొక్కింత మరుగుపర్చుచుండెను. కాని మధుసూదనుఁడు శుద్ధశ్రోత్రియునివలెగాక నవనాగరికలక్షణముల గొన్నిటి ననుగమించుచుండెను. విలువగల వస్త్రముల ధరించుటయం దాతని కభిలాష మెండు. గృహాలంకారములయం దచ్చటచ్చట ఆంగ్లేయపద్ధతులు గూడ నవలంబించుచుండెను.

గోపాలరావు మన మధుసూదనుని చిన్ననాటిసహపాఠి ఇంచుమించుగ సమవయస్కుఁడు. మీఁదు మిక్కిలి ప్రియమిత్రుఁడు. వారిరువురకు హృదయభేద మావంతయును లేదు. సామాన్యస్థితిమంతుఁడు. ఆంగ్లపాఠశాలయం దుపాధ్యాయుఁడుగ నున్నాఁడు. స్నేహలతను ద్రెంపజాలక యెదుటిడాబాలో నివాస మేర్పరుచుకొనెను. అతని భార్యయు గడుసుగుణవతి. పేదయింటిపడు చగుటచే శీల మామెను ప్రేమించెను. పార్వతీనామ మామెకు సార్థకనామధేయమే.

కాలము వక్రబుద్ధిగలది. శ్యామలామధుసూదనుల యనుకూలదాంపత్యము దేవునికి గూడ నసూయాకారణమయ్యెను. వెఱ్ఱివెఱ్ఱి తలంపులు మధుసూదనుని బాధింపదొడఁగెను. సౌందర్యవతి సౌశీల్యవతి కానేరదని యాతని

కొకపిచ్చియూహ. మధుసూదనుఁడు తన లోభక్ష గోచరయయిన ప్రతిసుందరివర్తనమును గూర్చి యనుమానపడజొచ్చెను. కడకు ప్రియసతి, సద్గుణరాశి, శ్యామలగూడనతనియనుమాన మను భూతమున కాహుతిగావలసివచ్చెను. మధుసూదనుఁడు నిజసతిశీలమును పరీక్షింప నెంచెను. నిశ్చయించెను. సక్రమముగ మొదలిడెను. ఆహా! శ్యామలా! నీనిత్యసహజ సౌందర్యమే నీకు విరోధమయ్యెగా! నిజనాథుని విషమపరీక్ష కెట్లు నిల్చెదవో!

మధుసూదనుఁడు మిత్రుఁడగు గోపాలునిసహాయ మపేక్షించెను. వెంటనే గోపాలునికొరకాతనిగృహమున కేగెను. మిత్రులిరువురు కృత్రిమనాటకము మొదలిడిరి. శ్యామల నిట్టిపరీక్ష గావించుటకు గోపాలుని కిచ్చ జనింపకున్నను ప్రియమిత్రుని వాక్యమునతిక్రమించజాలకుండెను. తాను మిత్రద్రోహిపాత్ర ధరించనయ్యెను. మధుసూదనుఁడు ఒండొక కార్యనిర్వాహణమునకై దూరప్రయాణ మొనర్చుచుంటిననియు నాల్గవదినమునకు మరల వత్తుననియు భార్య కెఱిగించి, తల్లియనుజ్ఞగైకొని యిలు వెడలెను.

మరునాఁడు సెలవుదినమగుటచే గోపాలుఁడింటియొద్దనే యుండెను భుజించి అలవాటు ప్రకారము మధుసూదనునియింటి కేగెను. శ్యామల ముందుగదిలో సోఫామీఁద ఆసీనయై యొక సచిత్రమాసపత్రికను చదువుచుండెను. ఆమె గోపాలుని వీక్షించి లేచెను.



శ్యామలా గోపాలుల సంభాషణము

భర్త యింటలేనపుడు తాను పరపురుషుని చెంత నిలుచుట తప్పని వెడల నుద్యమించెను. కాని గోపాలుఁడు తననాథుని కెక్కుడగు మిత్రుఁడు. భావమున ప్రియసోదరుని బోలినవాఁడు. చిరపరిచితుఁడు. అట్టివానికడ చాటేల? సోదరునితో సంభాషించిన పాపమా? కాదని మరల యాఁగెను. తన వికారచేష్ట కాతఁడేమనుకొనెనో యని పశ్చాత్తప్తురాలయ్యెను. కాని గోపాలుఁడు నవ్వుచు నామెనుకూర్చుండ నియమించెను.

ఇరువురు ఆసీనులైనపిమ్మట గోపాలుఁడు సంభాషణ మొదలిడెను. తనమిత్రునిగూర్చి మాటలాడ దొడగెను. ఆతనిపై దోషారోపణ మొదలిడెను. అసాధారణమగు నిట్టి భావము

గనపరచుచున్న గోపాలుని శ్యామల శంకించుచుండెను. అతనివారింప వలనుకాదు. సంభాషణ క్రమముగ వికటముగ దోచెను మధుసూదనునిపై దోషారోపణము — కల్పనా కథలు—వింతవింత యుదాహరణములు—లెక్కకు మిక్కుటమగు నన్నివిషయములు! శ్యామల నిశ్చేష్టిత యయ్యెను. ఆమెహృదయ సముద్రమందు వివిధభావతరంగములు పొర్లి పోవుచుండెను. కొన్ని నిజమని నమ్మును. తనభావము వెల్లడించును. ఒకప్పుడు మరల శంకించును. వికలహృదయయగు నామెస్థితి వర్ణింప నలవికాదు. కడకు బేలయగుటచే, తననాథుని దుష్టమార్గమునుండి మరల్పుమని గోపాలుని కోరెను; బ్రతిమాలెను; వేడెను. గోపాలుఁడు నివ్వెరపడి నట్లునటించి 'ప్రయత్నించెదన'నికొంతనమ్మఁబలికి తాను శ్యామల కనుగ్రహపాత్రుఁడ నైతినని కొంత యూరట జెందెను. ఇక శ్యామల తనచేతిలోని కీలుబొమ్మ యని యుప్పొంగి తన గృహమునకు వెడలి పోయెను.

శ్యామల తనభర్తనుగూర్చి విచారపడ దొడంగెను. నిశ్చలభావముతో నాలోచించెను. తన నాథుఁడు సద్గుణరాశియని నమ్మకము కుదుర్చుకొనెను. వేరుతలంపులకు జోటు లేదనుకొనెను. నిర్మలవికాసము నొందెను. సంతోషము యథాస్థాన మలంకరించెను.

సంధ్యాసమయమున గోపాలుఁడు మరల వచ్చెను. శ్యామల తన నాథునిపైగల నిశ్చితాభిప్రాయమును వెల్లడించెను. గోపాలుఁడు దిగ్భ్రమఁజెందెను. కాని ధైర్యమవలంబించెను. వేరుత్రోవ లేదు. ఎట్లైనను పరీక్ష పూర్తిచేయ నిశ్చయించెను. సంభాషణ మరల మొదలిడెను. శ్యామల ప్రతి యోపికతో నాలకించుచుండెను. గోపాలుఁడు మిక్కిలి దైన్యభావమును గనుపరచెను.

గోపా—శ్యామలా! నేను నిజముగ దిక్కుమాలినవాఁడ నైతిని.

శ్యామ—అదేమి, అట్లంటిరి?

గోపా—నిన్నొక్కసహాయ మపేక్షించుచున్నాఁడ; చేయగలవా?

శ్యామ—అదెట్టిదైనను యీసోదరి సిద్ధముగనున్నది.

గోపా—తప్పక యొనర్చెదవా?

శ్యామ—నా యందుఁగూడ ననుమానమా?

గోపా—తప్పఁగూడదుసుమా!

శ్యామ—ఏమినెట్టి?

గోపా—శ్యామలా! నిశ్చయముగఁ జెప్పుచున్నాను. నాప్రస్తుతావస్థ వర్ణింపజాలను. నన్ను నీవు దూరపలదు. నన్ను గటాక్షించి రక్షింపుము. అన్యుఁడనుగాను. ......అని తన మనోభిప్రాయమును దెలిపెను.

శ్యామల గుండె జల్లుమనెను. ఆమెకు మనలోకమే లేదు. శరీర మాపాదమస్తకము వణకదొడగెను. కొంచెము తెలివి తెచ్చికొనినపిదప యాతనివారించుటెట్లని విచారింపఁ దొడఁగెను. ఆతని కెట్టినీతి బోధించినను బధిరునిముందు గానమువలె నిష్ఫలమగునని యామె గ్రహించెను. ముప్పువలె ఆమె

కేదియో యాలోచన తోచెను. 'సెబాసని తలంచెను. వెంటనే యామె గోపాలునివైపు తిరిగి చిరునగవుతో 'తప్పక కొంచె మాఁగి విచ్చేయుము. నిన్ను సంతోసపరచెదను. ఇకఁ జను'మని మేడ దిగిపోయెను.

గోపాలుఁడు లేచెను. సంతోషము వెల్లివిరియుచుండెను. తనమిత్రుని దలంచుకొనెను. ఏలకో మరల దుఃఖసాగరమున మునింగెను. ఒక్కింత నిశ్చలభావమున విచారించెను. స్త్రీలస్వభావమున కాశ్చర్యపడజొచ్చెను. శ్యామలవిషయముఁ గూర్చి మరల నాలోచించెను. అంతయు బత్యక్షము. ఇంకను సందేహమెందులకు? మధుసూదనుని కెఱింగించుటయా? మానుటయా? యని శంకించెను. ఎఱింగించినఁ బందు... కాపురము పాడైపోవును. మానిన నిజముగ మిత్రద్రోహమగును. ఎట్లుచేయుటకు దోఁచక స్తంభీభూతుఁడై నిలిచిపోయెను. ఎట్టకేలకు నిశ్చలహృదయుఁ డయ్యెను. నిమిష మొకయుగముగ గడపుచు దనరాకకై యెదురుచూచుచు మధుసూదనుఁ డున్న సంకేతస్థలమునకు వెంటనే వెడలిపోయెను. మిత్రునకు బూసగ్రుచ్చిన ట్లంతయు నివేదించెను. మధుసూదనునికి గోపాగ్ని ప్రజ్వరిల్లెను. మాట పలుకఁడయ్యెను. మరల శాంత మవలంబించి మిత్రుని వెంట వెడలెను.

సూర్యుఁడస్తమించెను. మధుసూదనుని డెందమువలెనే జగ మంధకార బంధుర మయ్యెను. మిత్రు లిరువురు విచారముతోఁ దమగృహముల సమీపించిరి. మధుసూదనుఁడు లోని కేగుటెట్లు? పాపము! నిజకార్యసాధనకై మధుసూదనుఁడు తనగృహమును కృత్రిమోపాయమున బ్రవేశింపవలసిన వాఁడయ్యెను. మిత్రులిరువు రెట్లో మేడపైకి జేరిరి. ప్రాణములేని బొందివలె మందిరము కళావిహీనమై యుండెను. యజమానుఁడగు మధుసూదనుఁడింట లేమినిగాబోలు దీపము ప్రకాశించుట లేదు. మధుసూదనుని యజ్ఞాతస్థితి కంధకార మెక్కుడు సహాయకారియగుట కాతఁడు సంతసించెను. తనగదిప్రక్క నొక మూల యొదిగియుండెను. గదివాకిలి మూయబడియుండెను. గోపాలుఁడు శ్యామలకు రానున్న యాపదనుగూర్చి విచారపడుచు వికలమనస్కుఁడై యుండెను.

గోపాలుఁడు ద్వారమును సమీపించెను. గదిలోపల గుసగుసలు వినబడజొచ్చెను. గోపాలుని కేమియు నర్థమగుటలేదు. కంఠధ్వనులుగూడ స్పష్టముగ దెలియుట లేదు. 'శ్యామలా!'యని కొంచెము నెమ్మదిగ బిలిచెను. జబాబు లేదు. గుసగుస లాగినట్లుండెను. మరల 'శ్యామలా' యని పిలుచుచు గోపాలుఁడు తలుపు కొంచెము నెమ్మదిగ దట్టెను. 'ఇదే వచ్చితి' ననుచు శ్యామల తలుపు దెరచెను. గోపాలుని కింకెవ్వరగపడుటలేదు. అంత్యదశనున్న ప్రాణివలె దీపము మినుకు మినుకుమనుచుండెను. అట్లే మన మధుసూదనుని డెందము కొట్టుకొనుచుండెను. శ్యామలకంఠధ్వని వినఁగనే కోప మాతని సంపూర్ణముగ నావరించెను. కాని కొంచె మాగెను.

శ్యామల 'దయచేయుఁడ'నుచు లోని కేగెను. గోపాలుఁ డామె ననుగమించెను. గదిలో ప్రాణులవలె నిలిచిపోయెను. శ్యామల 'మరలవచ్చెద' ననుచు ప్రక్కనున్న గదిలోని కేగెను. మధుసూదనుఁడు కొంచెము ముందుకు జరిగి ద్వారముకడ నిలిచెను.

రెండు నిముసము లట్లు గడచెను. ప్రక్క గదిలోనుండి యొక స్త్రీ తన కెదురుగ వచ్చుచున్నట్లు గోపాలుఁడు గాంచెను. ఆమె మన శ్యామలయేనా? ఏమో? ఆమె యగ్నిగ వెంచి గోపాలునిపాదములపై వ్రాలి 'అక్క లేక యే యిల్లాలిమై వేగురెంచిన మీచరణ దాసి పార్వతి క్షమింప వేడుచున్నది. నాథా!' యనుచు నేమేమో చెప్పఁబోవుచు మాటరాక విలపించుచున్న పార్వతి ప్రత్యక్షమయ్యెను. గోపాలుని కంతయు నంధకారము. అంతయు స్వప్నమనగ నేంచెను. అప్పుడు యస్నమునగనే తల క్రిందికి వ్రాలెను. నేత్రములు జలప్రపూర్ణము లయ్యెను.

గోపాలుఁడు తనప్రియసతియగు పార్వతిని జూచి కాలక తనదృష్టిని వైకెత్తెను. తన యెదుట గదిగుమ్మములో శ్యామల నిలిచియుండెను. స్నేహితునివంక తనదృష్టిని మిత్రుని వంక ద్రిప్పెను. మధుసూదనుఁడు లేఁడు. కొంచెము దూరముగ నొదిగి శ్యామలను దదేక దృష్టితో జూచుచున్న మధుసూదనుని నాతఁడు వీక్షించెను. లేతచిఱునగవొక్కటి శ్యామలవదనముపై దాండవమాడుచుండెను. స్వచ్ఛమై, సహజమై, శాంతమై యొప్పు నాచిఱునగవు— హృదయమున గాటుకొన్న నవనీతకోమల మను వృక్షము బూచిన పుష్పముగోలెఁ బరిమళించు నా చిఱునగవు నిజమాయాదర్శనా కార్యక్రమమును దలపోయుచు నామె యాలయించిన యాచిఱునగవు — మధుసూదనుని స్తంభితుని జేసివైచినది అదిని నాకరించిన క్రొ దేవత నోడించి పారదోలినది. ఇదియంతయు రెండు నిముసముల కాలము.



"...గాదగ దాసి పార్వతి క్షమింప వేడుచున్నది. నాథా!"

ఎట్టకేలకు గోపాలుఁడు పార్వతిని లేవ

శ్యామల 'దయచేయుఁడ'నుచు లోని కేగెను. గోపాలుఁ డామె ననుగమించెను. గదిలో స్తంభమువలె నిలిచిపోయెను. శ్యామల 'మరలవత్తు' ననుచు ప్రక్కనున్నగదిలోని కేగెను. మధుసూదనుఁడు కొంచెము ముందుకు జరిగి ద్వారముకడ నిలిచెను.

రెండునిముసములు అట్లు గడచెను. ప్రక్క గదిలోనుండి యొకస్త్రీ తనకెదురుగ వచ్చుచున్నట్లు గోపాలుఁడు గ్రహించెను. ఆమె మరల శ్యామలయేనా? ఏమో! ఆమె యల్లుగురెంచి గోపాలునిపాదములపై వ్రాలి 'అజ్ఞతకమో యిన్నాళ్లమై వేగురెంచిన మీచరణదాసి పార్వతి క్షమింప వేడుచున్నది. నాథా!' యనుచు నేమేమో చెప్పఁ బోవుచు మాటరాక విలపించుచున్న పార్వతి ప్రత్యక్షమయ్యెను. గోపాలుని కంతయు నంధకారము. అంతయు స్వప్నమునఁ గాంచెను. అప్రయత్నముగనే తల క్రిందికి వ్రాలెను. నేత్రములు జలపూర్ణము లయ్యెను.

గోపాలుఁడు తనప్రియసతియగు పార్వతిని జూచి చాలక తనదృష్టిని పైకెత్తెను. తన యెట్టయెదుట గదిద్వారములో శ్యామల నిలిచి యుండెను. పిమ్మట నాతఁడు తనదృష్టిని మిత్రుని వంకకుఁ ద్రిప్పెను. మధుసూదనుఁడు లేఁడు. కొంచె మావల నొదిగి శ్యామలను దదేకదృష్టితో జూచుచున్న మధుసూదనుని నాతఁడు వీక్షించెను. లేతచిఱునగ వొకటి శ్యామలవదనముపై తాండవమాడుచుండెను. స్వచ్ఛమై, సహజమై, శాంతమై యొప్పు నాచిఱునగవు— హృదయమున నాటుకొన్న పవిత్రప్రేమ వృక్షము పూచిన పుష్పముపోలెఁ బరిమళించు నాచిఱునగవు



“ ...నీ చరణదాసి పార్వతి క్షమింపవేడుచున్నది. నాథా!”

నిజమాతృకముగ కార్యక్రమమును దలపోయుచు నామె పాలయించిన యాచిఱునగవు — మధుసూదనుని స్తంభితుని జేసివైచినది ఆపగి నాకరించిన క్రొత్త దేవత నోడించి పారఁదోలినది. ఇదియంతయు రెండు నిముసముల కాలము.

ఎట్టకేలకు గోపాలుఁడు పార్వతిని లేవ

నెత్తెను. మధుసూదనుని లోనికిఁ దెచ్చెను. శ్యామల నిజనాథుని గాంచినంతనే విస్మయ మొందెను. పాపమామె కిదంతయు స్వప్నావస్థవలె దోఁచెను. పార్వతికి మనలోకమే లేదు. నెమ్మదిగ గదియంతయు నిశ్శబ్ద మావరించెను. అంతయు శాంతిమయము. ఒండొరుల క్షమాపణలతో రంగము ముగిసెను. గోపాలమధుసూదనులకు పరాభవబాణములచే దగిలినగాయములను కాలము క్రమముగా మాన్పజొచ్చెను.



# సన్ధ్యోపాసన

సాహిత్యసరస్వతి సీ॰పి॰ ఆంజనేయులు గారు

"అహ రహ స్సన్ధ్యా ముపాసీత"

I

౧. ఆచమన గీత—

దేవ! నీ వెప్పుడు నొసంగు దివ్యజలము
మామనోవాంఛితానందమార్గమునకు
నగునుగాత, తృప్త్యర్థంబు నగునుగాత,
యన్నికడల సువృష్టి మా కగునుగాత. ౧

౨. ఇంద్రియ స్పర్శ—

ఈశ్వరా! నీవు మాసమస్తేంద్రియముల
కధిపుఁడవగాన, వాని ధర్మానుకూల
గతిని నడుపుము బలసమజ్ఞల నొసంగి,
మముఁ దొలంచుము సర్వదుఃఖములనుండి

౩. మార్జన గీత—

జనక! మాసకలాంగముల్ స్వచ్ఛములును
బావనంబులు నగుఁగాత, భద్రకర్మ
లందు నెపుడు నియుక్తంబు లగునుగాత,
కలుషకర్మవర్జితములై క్రాలుఁగాత! 3

౪. ప్రాణాయామ గీత—

నీవె ప్రాణస్వరూపుండ, వీవె సకల
ఖలవినాశకరుఁ డవు, సుఖప్రదుఁడవు,
ఘనుఁడ వీజగత్కర్తవు, కాంతిమయుఁడ
వీవె, సత్యకారణుఁడవు, నీవె దేవ! ౪

౫. అఘమర్షణ గీతలు—

సర్వమును నీవె సృష్టించి, సర్వగతుల
వ్యాపకుఁడవయి, యతిసూక్ష్మరూపమున నె
యఖిలజనముల పాపపుణ్యములఁ గనుచు
నెల్లరకు యథావత్ఫలంబిడుదు వీశ! ౫
ఇది తెలిసి మేము భీతి నీయెడ వహించి,
మనసునను వాక్కునను కాయమునను పాప
కృత్యముల నొకప్పుడు సల్ప కెల్లయెడలఁ
దగవెఱింగి వర్తింపఁ దొడఁగుము మాకుఁ

దేవ! నీ వెప్పుడు.